## తెలుగు సినిమా వసంతం

ఆస్టిన్ తెలుగు కార్యక్రమం భాషకే పరిమితం కాకుండా, ఈ తరం తెలుగు విద్యార్థులలో సంస్కృతి పట్ల అభిరుచి పెంచడానికి దోహద పడుతోందని 'తానా' కార్యదర్శి, ఆస్టిన్ తెలుగు కార్యక్రమ అభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రసాద్ తోటకూర చెప్పారు. తెలుగును ఒక భాషగానే కాకుండా ఒక సాంస్కృతిక రంగంగా భావించి, ఆ భాషను అధ్యయనం చెయ్యాల్సిన అవసరం ఉదని వివరిస్తూ తెలుగు విద్యార్థి బ్రైస్ రాబిన్సన్ ఆసక్తికరమయిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు.

ఆస్టిన్ – టెక్సస్ తెలుగు విద్యార్థుల సమాఖ్య అధ్యక్షురాలు దీపికా ముత్యాల, ఉపాధ్యక్షురాలు దివ్య యలమంచిలి తెలుగు సమాఖ్య కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సమాఖ్యలో అనుపమ అట్లూరు, ప్రియా కుమార్ ఎలిజబెత్, రంజనీ దావలాత్, హర్ష ఒరుగంటి, నవీన్ చల్లపల్లి, బ్రైస్ రాబిన్సన్, మనోజ్ మిక్కిలినేని కార్యవర్గ సభ్యులు. ప్రసాద్ తోటకూర, కోనేరు ఆంజనేయులు, ముత్యాల పద్మశ్రీ, వై.వి. రావు, ఎస్.ఎస్. రావు, అనంత్ బొబ్బిలి, మాధవరావు గోవిందరాజు, డాక్టర్ అఫ్సర్, రామ్ యలమంచిలి గౌరవ సలహాదారులు. శుక్రవారం జరిగిన తెలుగు సినిమా వసంతం వేడుకల్లో వీరంతా పాల్గొనడం కార్యక్రమానికి కొత్త శోభనిచ్చింది. వారితో పాటు రాంకీ చేబ్రోలు, మురళి వెన్నం, పులిగండ్ల విశ్వనాధం, సి.ఆర్. రావు, ఎ. మురళి, రాజా ముత్యాల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డల్లాస్‌లో 'నెల నెల తెలుగు వెన్నెల'

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వారి తెలుగు సాహితీవేదిక 20వ నెల నెల తెలుగు వెన్నెల కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించారు. స్థానికంగా ఒక రెస్టారెంట్‌లో ఈ కార్యక్రమాన్ని ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. అమెరికాలోని వివిధ ప్రాంతాలనుంచి ఈ కార్యక్రమానికి సుమారు 50 మంది సాహితీ ప్రియులు హాజరయ్యారు. పద్మశ్రీ ఎస్.వి.రామారావు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

నందివాడ ఉదయభాస్కర్ తన స్వీయ కవితను చదివి వినిపించడంతో ఈ కార్యక్రమం ప్రారంభం అయింది. ఆ తరువాత చంద్ర కన్నెగంటి మాట్లాడుతూ తెలుగు కవిత్వంలోని కొన్ని విశేషాంశాలను సభికులకు తెలియజెప్పారు. ఆ తరువాత సురేష్ మండువ కొత్తగాలి కవితా సంపుటి సభికులను ఆకట్టుకుంది. తరువాత లక్ష్మీనాగ్ సూరిభొట్ల ఉగాది కవితలు వినిపించారు. ముఖ్యఅతిథి ఎస్.వి.రామారావు గురించి, తోటకూర ప్రసాద్ సభకు పరిచయం చేశారు.

ముఖ్యఅతిథి రామారావును శ్యామల రుమాళ్ల, శాంత పులిగండ్ల, పూర్ణ నెహ్రా తదితరులు దుశ్శాలువతో సత్కరించారు. టాన్‌టెక్స్ ఉపాధ్యక్షుడు ఎస్.ఎం.ఎస్.రెడ్డప్ప పుష్పగుచ్ఛం, సాహితీవేదిక జ్ఞాపికలను అందించారు. ఎం.వి.ఎల్.ప్రసాద్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

namasteandhra.com